మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శనివారం | 9 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 8






### ఈనెల 10న మత్స్యకారులకు

# గుర్తింపు కార్డుల పంపిణీ


### హాజరుకానున్న మంత్రులు

### చింతల్ చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 08, మనం న్యూస్ః మత్స్య సహకార సంఘ సభ్యుల గుర్తింపు కార్డులను త్వరలోనే పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. ఈనెల 10వ తేదీన రాష్ట్ర మంత్రి హరీష్‌రావు, పశు సంవర్ధక మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు జిల్లా కేంద్రంలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా మత్స్యశాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఉచిత చేపలు వదిలే కార్యక్రమం చింతల్ చెరువులో ఉన్నందున వాటి పరిసర ప్రాంతాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. పత్తి మార్కెట్‌లో నిర్వహించే బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లపై వివరించారు. సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల్లోని గ్రామాల్లో గల మత్స్యకార సహకార సంఘ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు పంపిణీ చేసే కార్యక్రమం ఉంటుందన్నారు. ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలతో కలిసి ఎంపిడిఓ, ఎంపిఓలు గుర్తింపు కార్డుల పంపిణీకి గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన శిబిరాల్లో పంపిణీ చేయాలన్నారు. కార్డును నేరుగా సభ్యుడికే అందజేయాలన్నారు. అందరికీ భోజన ఏర్పాట్లు కల్పించాలన్నారు. వాహనాల పార్కింగ్, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ అధికారులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్, ప్రజాప్రతినిధులు వేలేటి రాధాకృష్ణశర్మ, కడవేర్గు రాజనర్సు, మచ్చ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### ఓటరు నమోదు దరఖాస్తులు వెంటనే పరిశీలించాలి

జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్



8 లో

# ఓటమి భయంతోనే పథకాలు



- రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే
- తెలంగాణ ప్రజల కోసమే నా జీవితం
- నల్గొండ టికెట్‌ను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా
- త్రీ ఫేజ్ విద్యుత్ 20 గంటలు ఇస్తున్నారా?
- 17న జరిగే సభను విజయవంతం చేయాలి
- కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

సిద్దిపేట, సెప్టెంబర్ 08, మనం న్యూస్ ప్రతినిధిః రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతోనే బిఆర్ఎస్ ప్రభుత్వం వివిధ బంధుల పేరిట పథకాలను తీసుకువస్తుందని కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో వివాహానికి హాజరైన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిజంగా ప్రజల పక్షపాతి అయితే ఎన్నికల ముందు ప్రజలను మభ్య పెట్టడానికి పథకాలను తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. మంత్రి హరీష్‌రావు 24 గంటల కరెంటు ఇస్తున్నామని ప్రతీ సందర్భంలో చెప్తున్నారని, 20 గంటలు త్రీ ఫేజ్ కరెంటు ఇస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. ఈనెల 17న తన నియోజకవర్గంలోని కొంగరికలాన్ వద్ద జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. సోనియాగాంధీ నాలుగు కోట్ల ప్రజలు బాగుపడుతారని తెలంగాణను ఇస్తే కేవలం 400 కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయన్నారు **మిగతా 2లో..**

# గౌరవెల్లి ప్రాజెక్టు పై రాజకీయ కుట్రలు

### అన్ని కేసులు కొట్టుడుపోయాయి

### ఎన్జీటీ తీర్పు రాగానే కేసీఆర్‌తో ప్రారంభం

### అభివృద్ధికి చిరునామ హుస్నాబాద్

### హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్

హుస్నాబాద్,సెప్టెంబర్ 8,(మనం న్యూస్)ః గౌరవెల్లి ప్రాజెక్టు పై కొందరు ఓర్వలేని తనంతో కుట్రపూరితంగా కేసులు వేసారని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లకావత్ మానస అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ హజరైనారు. ఈ సందర్భంగా **మిగతా 2లో..**



# ఓటమి భయంతోనే పథకాలు

మొదటి పేజీ తరువాయి..

తెలంగాణ వస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆశ చూపించి ఉద్యోగాలు ఇవ్వని ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 70 వేల ఖాళీలుంటే కేవలం 6వేల ఉద్యోగాలకు మాత్రమే ప్రకటన వేశారని ఆయన మండిపడ్డారు. ఐదు లక్షల కోట్ల అప్పులు సీఎం కేసీఆర్ చేశాడని, సంపాదనంతా మిత్తీలు కట్టడానికే పోతుందన్నారు. హోంగార్డులకు భ ద్రత నివ్వకపోగా హోంగార్డు రవిందర్ ఆత్మహత్య చేసుకుంటే కనీసం స్పందించకపోవడం విడ్డూరమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా హోం గార్డులను గుర్తిస్తామని కేసీఆర్ మోసగించాడన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన రూ. 400ల పెన్షన్ ఇప్పుడు రూ. 4 వేలతో సమానమన్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అని చెప్పి మోసగించాడన్నారు. బంగారు తెలంగాణ బతకలేని తెలంగాణగా మారిందన్నారు. 65 శాతం ఉన్న బిసిలకు మూడు మంత్రి పదవులిస్తే రెడ్డి, వెలమలకు ఎనిమిది మంత్రి పదవులు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజల కోసమే తాను బతుకుతున్నానని, అవసరమైతే తన నల్గొండ టికెట్‌ను ఇతరులకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ప్రజలు ప్రతి ఒక్కటి గమనిస్తున్నారని, కేసీఆర్ మాటలు నమ్మే పరిస్థితుల్లో ఎవరూ లేరని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోయారని, వచ్చే ఎన్నికల్లో



ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దరిపల్లి చంద్రం, అత్తు ఇమామ్, మీసం నాగరాజు, యాదగిరి, లక్ష్మి, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.



## రహదార్ల విస్తరణకు నిధులు మంజూరు

### రూ. 30.65 కోట్లు

### మంజూరు చేసిన మంత్రి హరీష్‌రావు



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 08, మనం న్యూస్ః సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని పలు రహదారుల విస్తరణకు, నిర్మాణాలకు రూ. 30.65 కోట్లు నిధులు మంజూరైనట్లు మంత్రి హరీష్‌రావు తెలిపారు. హన్మకొండ రోడ్డు రాజ్‌గోపాల్‌పేట గ్రామం నుండి వయా గోనెపల్లి మీదుగా ఇబ్రహీంనగర్, కరీంనగర్ రాజీవ్ రహదారి వరకు 8.3 కి.మీ.లు ఒక వరుస ఉన్న రహదారి రెండు వరుసల విస్తరణకు రూ.14.50 కోట్లు, ఇబ్రహీంనగర్ వద్ద బ్రిడ్జి నిర్మాణం, సిద్దిపేట అర్బన్ మండలం కిష్టసాగర్ గ్రామం నుండి సిద్దిపేట బైపాస్ రోడ్డులోని టిటిసి భవన్ వరకు 2.2 కి.మీలు ఉన్న రహదారి విస్తరణకు రూ. 3.65 కోట్లు, చిన్నకోడూరు మండలం గంగాపూర్ నుండి విఠలాపూర్ గ్రామం వరకు 5.8 కి.మీ.ల వరుస రహదారి రెండు వరుసల విస్తరణకు రూ.12.50 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.



## నీరు నిల్వ ఉండకుండా చూడాలి

### ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో

### మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 08, మనం న్యూస్ః పట్టణ ప్రజలు ఇంట్లో నీటి నిల్వ ఉండకుండా చూడాలని మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్ అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 5వ వార్డులో కౌన్సిలర్ వినోద్‌గౌడ్‌తో కలిసి ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. కుండీలలో, పాడైపోయిన టైర్లలో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. ఖాళీ స్థలాలలో నిల్వ ఉన్న వర్షపు నీటిలో మలథాన్ పిచికారీ చేయించారు. ఇండ్లలో పాత డ్రమ్ముల్లో నిల్వ ఉన్న నీరు, పూలకుండీల్లో నీటిని తొలగింపజేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ మాధవి, ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 8, మనం న్యూస్ః ప్రజలు సైబర్ నే రాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట రూరల్ ఎస్ఐ కిరణ్‌రెడ్డి అన్నారు. నారాయణరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మహిళల రక్షణకై ఉన్న చట్టాలపై, సైబర్ నేరాలపై గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కిరణ్ రెడ్డి మాట్లాడుతూ సెల్ఫ్‌డిఫెన్స్ ద్వారా మహిళలు ఏ విధంగా రక్షణ పొందవచ్చో వివరించారు. డయల్ 100 ప్రాముఖ్యత, మహిళలు గృహహింసకు, వరకట్నం వంటి అంశాలపై స్నేహిత, మహిళ సెంటర్‌లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని, ఎవరైనా వేధించినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే 100 నెంబర్‌కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యప్రకాష్, అధ్యాపకులు, షీ టీమ్ సిబ్బంది కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు ప్రేమలత, మీనాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డా. హేమరాజ్‌సింగ్



దుబ్బాక, సెప్టెంబర్ 08, మనం న్యూస్ః వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు త్వరగా ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక వంద పడకల ప్రభుత్వాసుపత్రి సూపరింటెంట్ డా. హేమరాజ్‌సింగ్ తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులకు గురైతే ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వెంటనే ప్రభుత్వాసుపత్రిలో సంప్రదిస్తే మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా డెంగ్యూ వ్యాధికి గురైన వారికి సైతం ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. కావున ముందుగా ప్రజలు అప్రమత్తంగా ఉన్నట్లయితే వ్యాధులను నివారించవచ్చని, ఇంటి ఆవరణలో నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలు అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులను వృధా చేసుకొని ఆర్థికంగా ఇబ్బందులకు గురికావద్దని, ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతందని, ఏదైనా సమస్య తలెత్తితే ప్రభుత్వ ఆసుపత్రి వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్టు పై రాజకీయ కుట్రలు

మొదటి పేజీ తరువాయి..

ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో మంజూరు అయిన నూతన గ్రామ పంచాయతీ భవనాలను త్వరితగతిన నిర్మాణం చేపట్టాలన్నారు. హుస్నాబాద్ అభివృద్ధిలో ప్రజాప్రతినిధులందరి పాత్ర అభినందనీయం అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తయి ట్రయల్‌రన్‌ను కూడా విజయవంతం చేసు కున్నామని ఆయన తెలిపారు. కాళేశ్వరం నీళ్లు గౌరవెల్లి ప్రాజెక్టులోకి తీసుకువచ్చామన్నారు. భూనిర్వాసితులతో కేసులను ఏవరో కొందరు రాజకీయ నాయకులు కేసులు వేపించారమో అని ఆయన ఆరోపించారు. గౌరవెల్లి ప్రాజెక్టు పై ఉన్న అన్ని కేసులు కొట్టుడుపోయాయి అని ఒకే ఒక్క కేసు గ్రీన్ ట్రిబ్యూనల్ ఉందన్నారు. అది తీర్పు రావడంతోనే సీఎం కేసీఆర్ చేతుల మీదుగా గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. కేసులు వేసిన వారు రైతుల శ్రేయస్సు కోసం ఆలోచించాలన్నారు. పెన్షన్, రేషన్ కార్డులు రావడం లేదని ఎమ్మెల్యే దృష్టికి సభ్యులు తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే అర్హులందరికి పెన్షన్, రేషన్‌కార్డులు అందజేస్తామని ఆయన స్పష్టం చేసారు. అక్కనపేట మండలంలోని కొన్ని గ్రామాలు ప్రజల అభిప్రాయాల మేరకు హుస్నాబాద్ మండలంలో కలపాలని కోరినందున ఆయా గ్రామాలను త్వరలోనే హుస్నాబాద్ మండలంలో కలుపుతామని ఆయన తెలిపారు. హుస్నాబాద్ మండలంలో అన్ని గ్రామాల్లో మౌళిక సదుపాయాల కోసం



అత్యధిక నిధులు తెచ్చుకున్నామని రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు, సామాజిక భవనాలు, వైకుంఠదామాలు, పల్లె ప్రకృతి వనాలు, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు తీసుకువచ్చామన్నారు. మిషన్ కాకతీయ ద్వారా అన్ని చెరువులను అభివృద్ధి చేసుకున్నామని ఆయన గుర్తు చేసారు. కాలువల పై చెక్‌డ్యామ్‌లు నిర్మించుకున్నందున గ్రామాల్లో బావులు పుష్కలంగా జలకళతో ఉన్నాయన్నారు. చెక్‌డ్యామ్‌లు కావాలని కోరినప్పటికి 3 ఎమ్ఎఫ్‌టి లేదంటూ చెక్‌డ్యామ్‌లు రద్దు అయ్యాయి త్వరలోనే వాటి మంజూరీకి కృషి చేస్తానాని ఆయన తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసుకున్నామని ఆయన తెలిపారు. మన ఊరు – మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుకున్నామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిని, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తహసీల్దార్, ఎంపీడీవో, ఆయా శాఖల అధికారులు, తదితరులున్నారు.

# ఐక్యతతోనే గౌడన్నల అభివృద్ధి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగం గౌడ్

నంగునూరు, సెప్టెంబర్ 08, మనం న్యూస్: ఐక్యతతోనే గీత కార్మికుల అభివృద్ధి సాధ్యమవుతుందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్ అన్నారు. ఈనెల 10వ తేదీన సిద్దిపేటలోని మహారేణుక ఎల్లమ్మ దేవి గౌడ కళ్యాణ మండపం మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం, గౌడ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి జన సమీకరణలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని నర్మెట గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 10న సిద్దిపేటలో గౌడ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వానికి గీతా కార్మికులు చెల్లించే అనేక రకాల పన్నులను రద్దు చేసిందన్నారు. వివిధ గ్రామాల్లో కమ్యూనిటీ భవన నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. గౌడ ఆత్మీయ సమ్మేళనంలో పెద్ద ఎత్తున గీత కార్మికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంగునూరు నల్లపోచమ్మ ఆలయ చైర్మన్ కోల మహేందర్ గౌడ్, మండల గౌడ సంఘం నాయకులు రంగు రాజు గౌడ్, సంఘం అధ్యక్షులు ఉప్పలయ్య గౌడ్, మహేందర్ గౌడ్, చంద్రం గౌడ్, రాములు గౌడ్, సత్తయ్య గౌడ్, పోచయ్య గౌడ్, ఆకుల రాజు గౌడ్, దశరథం గౌడ్, వేణు గౌడ్, విజయ్ గౌడ్, పరశురాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష రూపాయల రుణమాఫీ రైతులందరికీ వర్తింపజేయాలి




## సిపిఐయం పార్టీ మండల కార్యదర్శి కొంగరి వెంకటమావో

చేర్యాల, సెప్టెంబర్ 08, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఇబ్బందులను గమనంలో ఉంచుకొని గతంలో రైతులకు ఇచ్చిన రుణమాఫీని పూర్తి స్థాయిలో రైతులందరికీ వర్తింపజేయాలని, కొత్త రుణాలు అందించాలని సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో డిమాండ్ చేశారు. రుణమాఫీ అమలు చేస్తున్న క్రమంలో బ్యాంకు అధికారులు రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులకు ఎలాంటి సమాధానం చెప్పకుండా వ్యవహరిస్తున్న బ్యాంకు సిబ్బంది తీరును సిపిఐఎం పార్టీ, తెలంగాణ రైతు సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ మేరకు శుక్రవారం చేర్యాల ఎస్‌బిఐ బ్యాంకు ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టి పలు డిమాండ్‌లతో కూడిన మెమోరాండం బ్యాంక్ మేనేజర్ శ్రీలతకు అందించారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కొంతమందికే బ్యాంకు అధికారులు అమలు చేస్తున్నారని, 2018 వరకు బ్యాంకులో రుణం తీసుకున్న రైతులందరికీ మాఫీ కావడం లేదని, మాఫీ అయినవారికి అసలు, వడ్డీ కలిపి లక్ష రూపాయల లోపు ఉన్నప్పటికీ ఇందులో కొంత మేరకు రుణమాఫీ చేస్తున్నారని, ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతాంగాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని సిపియం పార్టీ రైతు సంఘం నిర్వహించే పోరాటాలకు బాధిత రైతులందరూ పార్టీలకతీతంగా పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ కార్యకర్తలు రాళ్లబండి నాగరాజు, గొర్రె శ్రీనివాస్, మేడిపల్లి చందు, బోయిని మల్లేశం, పోలోజు శ్రీహరి, గుండ్ర రవిందర్, రాళ్లబండి భాస్కర్, ఎండి ఎజా, ఇప్పకాయల శోభ, రైతు సంఘం కార్యకర్తలు ఆముదాల నర్సిరెడ్డి, పోనుగోటి శ్రీనివాస్‌రెడ్డి, బైరి శ్రీనివాస్, బైర లింగం, చిమ్మ అంజయ్య, కర్రె సత్తయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు ఉపాధ్యాయ బృందం ఆర్థిక భరోసా

## చేయూతనందించిన గ్రామస్తులు



దౌల్తాబాద్, సెప్టెంబర్ 08, మనం న్యూస్: దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్ జెడ్పిహెచ్ఎస్‌లో విద్యను అభ్యసిస్తున్న దొడ్డి శిరీష, ఇందుప్రియాల్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న డి. శ్రావణి, రసికల తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతి చెందడంతో అనాథలుగా మిగిలారు. ఈ మేరకు అనాథలుగా మారిన ముగ్గురు పిల్లల భవిష్యత్ కోసం పాఠశాల తరుపున రూ.1 లక్ష 66 వేలు, గ్రామస్తుల తరుపున రూ.60 వేలు పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథలుగా మారిన ఆడపిల్లల కోసం తమ స్కూల్ తరుపున విద్యాభ్యాసంతోపాటు మంచి భవిష్యత్తుకు కూడా ఆదుకుంటామని వారు తెలిపారు. ఇంకా ఎవరైనా పిల్లలకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం గ్రామ ప్రజలు తోడుగా ఉండి వారికి అన్ని విధాలుగా గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి కుమార్, ఉపాధ్యాయ బృందంతోపాటు గ్రామస్తులు ఉన్నారు.



# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు

దౌల్తాబాద్, సెప్టెంబర్ 08, మనం న్యూస్: శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని గాజులపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రతి సంవత్సరం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించి విద్యార్థులతో వేధారణలు నిర్వహించి గ్రామంలో ప్రతి వీధిలో పిల్లలతో సంబరాలు నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పవారి శ్రీనివాస్, వార్డు సభ్యులు రాజు, ఎస్ఎంసి చైర్మన్ దశరథం, పాఠశాల ఉపాధ్యాయులు త్యాగరాజు, నరేష్‌రెడ్డి, అనిల్, సింహ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో

# పోషణ మాసోత్సవాలు



దౌల్తాబాద్, సెప్టెంబర్ 08, మనం న్యూస్: గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పోషకాహారం పట్ల సరైన అవగాహన కలిగి ఉండి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సిడిపిఓ చంద్రకళ అన్నారు. శుక్రవారం రోజున దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఇందుప్రియాల్ సెక్టార్ తిరుమలాపూర్ గ్రామ రైతు వేదికలో పోషణ మాస కార్యక్రమం నిర్వహించి గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, పాఠశాల విద్యార్థినిలకు పోషకాహార విలువలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ దుబ్బాక ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రతి లబ్ధిదారులకు పోషక ఆహారం అందిస్తూ వాటి విలువలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతినెల తల్లి, బిడ్డల బరువు, ఎత్తు తూచి పోషకాహార లోపం ఉన్న పిల్లలకు వైద్యాధికారుల సూచన మేరకు అదనపు పోషకాహారం అందించి సాధారణ స్థితికి తీసుకురావడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎంఆర్ఓ సుజాత, ఇందుప్రియాల్ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ కిరణ్, గ్రామ సర్పంచ్ భాగ్య, ఎంపిటిసి దేవేందర్, పంచాయతీ కార్యదర్శి నరేష్, పోషణ్ అభియాన్ సిబ్బంది జిల్లా కో ఆర్డినేటర్ వెంకట ప్రసాద్, దుబ్బాక బ్లాక్ కో ఆర్డినేటర్ శ్యాంసన్, సెక్టార్ సూపర్‌వైజర్ గిరిజ, ఏఎన్ఎం మార్త, ఆశలు రాణి, కృష్ణవేణి, గర్భిణీలు, బాలింతలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



చేర్యాల, సెప్టెంబర్ 08, మనం న్యూస్: ప్రభుత్వ పాఠశాల ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయులు అంది విజయ్ జన్మదినం సందర్భంగా చేర్యాల మండల కేంద్రంలోని గట్టుతోట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు, ప్యాడ్‌లు, కాపీ రైటింగ్ బుక్కులను స్థానిక కౌన్సిలర్ యాట కనకమ్మ యాదగిరి చేతుల మీదుగా పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వంగ విజయ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కౌన్సిలర్ కనకమ్మ యాదగిరి మాట్లాడుతూ గట్టుతోట పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తూనే, దాతల సహకారం ఉన్నట్లయితే ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయులు అంది విజయ్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు సామాగ్రి అందించడం అభినందనీయమని, ఆయనకు అందరి తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ యాట లింగయ్య, ఉపాధ్యాయులు కోడిపల్లి ప్రశాంత్ కుమార్, అమల తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే అందుబాటులోకి ఆర్టీసి బస్టాండ్

### టిఎస్ఆర్టీసి హైదరాబాద్ జోన్ ఈడి పురుషోత్తం నాయక్



గజ్వేల్, సెప్టెంబర్ 08, మనం న్యూస్ః గజ్వేల్ పట్టణంలోని మోడ్రన్ బస్టాండ్‌ను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని టిఎస్ ఆర్టీసి హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం నాయక్ పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లలో నిర్మిస్తున్న బస్టాండ్‌లు, గజ్వేల్ పట్టణంలో నిర్మిస్తున్న బస్ బేను ఆయన పరిశీలించారు. ఆర్టీసి బస్టాండ్‌లో ప్రస్తుతం జరుగుతున్న పనుల వివరాలను పంచాయతీ రాజ్ డిఈఈ అజయ్, ఏఈ నాగేందర్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ఆర్టీసి బస్టాండ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి లోపాలు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వారి వెంట సంగారెడ్డి రీజియన్ మేనేజర్ సుదర్శన్, డిప్యూటీ రీజియన్ మేనేజర్ దైవాదీనం, పంచాయతీరాజ్ డిఈఈ అజయ్ పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 08, మనం న్యూస్ః జిల్లా మహిళా సమైక్య భవనం, మహిళా ప్రాంగణం, వృద్ధాశ్రమ భవనాల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి శివారులో రూ. 4 కోట్ల నిర్మాణ వ్యయంతో నిర్మిస్తున్న జిల్లా మహిళ సమైక్య భవనం, రూ. 1 కోటి నిర్మాణ వ్యయంతో వృద్ధాశ్రమం, రూ. 70 లక్షలతో నిర్మిస్తున్న మహిళా ప్రాంగణ పనులను జిల్లా కలెక్టర్ శుక్రవారం





క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా ప్రాంగణం పనులు దాదాపు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో కాంట్రాక్టర్‌ను అభినందించారు. ప్రహారీ గోడ వెంబడి లోపల పెద్ద మొక్కలు పెట్టాలని సూచించారు. కాంట్రాక్టర్‌లు సమన్వయంతో పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువు లోపల ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ రాంగోపాల్‌రెడ్డి, అదనపు డిఆర్‌డిఏ పిడి రవిందర్, పిఎస్‌యుడబ్ల్యూఐడిసి పిడి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో వ్యక్తి మృతి



దుబ్బాక, సెప్టెంబర్ 08, మనం న్యూస్ః పాము కాటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఎనగుర్తి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోన ఎనగుర్తి గ్రామానికి చెందిన ఎనగుర్తి బాబు (28) పెయింటింగ్ చేస్తూ జీవనం కొనసాగించేవాడు. రోజు మాదిరిగానే ఆగస్టు 31వ తేదీన రాత్రి 9 గంటలకు భోజనం చేసి ఇంటి ముందు గల ఇసుకలో పడుకున్నాడు. సుమారు 11 గంటలకు నిద్రలేచి మెడ మీద పాము కరిచిందని ఇంట్లో వారికి తెలుపగా వెంటనే 108 అంబులెన్స్‌లో సిద్దిపేటకు తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మరణించినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతుని తల్లి ఎనగుర్తి సత్తవ్వ ఫిర్యాదు మేరకు భూంపల్లి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సీఎం కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావాలి

### ఏఎంసి ఛైర్మన్ మల్లేశం



చేర్యాల, సెప్టెంబర్ 08, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావాలని, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సైతం మూడవసారి ఎమ్మెల్యే కావాలని కోరుతూ చేర్యాల పట్టణ కేంద్రంలోని ఉప్పలమ్మ గుడి వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌స ఉంకరి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ముడుపు కట్టారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మూడవసారి సీఎం కావాలని, అదేవిధంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఎమ్మెల్యే కావాలని కోరుతూ ఉప్పలమ్మ గుడి వద్ద ముడుపు కట్టడం జరిగిందన్నారు. ప్రజల కోసం నిరంతరం పాటుపడే వారు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే యాదగిరి రెడ్డి అని, భగవంతుడు, ప్రజల ఆశీస్సులతో వారు ముచ్చటగా మూడవసారి బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పూర్మ వెంకట్‌రెడ్డి, ఏఎంసి కార్యదర్శి గ్యాదరి పరమేశ్వర్, మున్సిపల్ ఛైర్మన్ అంకుగారి స్వరూప రాణి, పాలకవర్గ సభ్యులు శనిగరం సత్యనారాయణ, నల్లగొప్పుల రాములు, మైకా ఉమామహేశ్వర్, బుట్టి ఆగమల్లు, తాటికొండ సదానందం, జిల్లాల మహేందర్‌రెడ్డి, బామండ్లపల్లి రాజు, వంగ రామరాజు, బీమరాజు, మెరుగు కృష్ణ, జిల్లా రాజేశం, బుచ్చిరాములు, పిలిగిల్ల పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారి అమూల్యకు అండగా మంత్రి హరీష్‌రావు

కొండపాక, సెప్టెంబర్ 08, మనం న్యూస్ః కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పల్లె రవి మౌనికల చిన్న కూతురు అమూల్యకు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు అండగా నిలిచారు. అమూల్య బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నందున వైద్య ఖర్చులను భరించలేని పరిస్థితిలో వారి కుటుంబం ఉంది. ఈ విషయాన్ని బిఆర్ఎస్ అధ్యక్షులు నూనె కుమార్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా మంత్రి హరీష్‌రావు స్పందించిన తన ఓఎస్‌డి శ్రీనివాస్‌కు తగు చర్యల నిమిత్తం ఆదేశాలు జారీ చేశారు. వైద్య ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భర్తిస్తుందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. విషయం తెలపగానే మంత్రి వారి కుటుంబానికి అండగా నిలవడంతో అమూల్య కుటుంబీకులతోపాటు, దుద్దెడ గ్రామ ప్రజలు మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## తొగుట ఎస్ఐగా బి. లింగం బాధ్యతల స్వీకరణ



తొగుట, సెప్టెంబర్ 08, మనం న్యూస్ః తొగుట ఎస్ఐగా బి. లింగం శుక్రవారం సాయంత్రం బధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు ఎస్ఐగా పని చేసిన కరుణాకర్‌రెడ్డి గత నెలలో ఇక్కడి నుండి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో బి. లింగం తొగుట ఎస్ఐగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో టేక్మాల్, మెదక్ టౌన్ ఎస్ఐగా పని చేసి బదిలీపై తొగుటకు రావడం జరిగింది. తొగుట సిఐ కమలాకర్‌ను ఎస్ఐ లింగం మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లింగం మాట్లాడుతూ తొగుట మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు స్టేషన్ సిబ్బంది సహకారంతో మండలంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం తలెత్తకుండా చూస్తామన్నారు.

# డిడిలు కట్టిన వారికి వెంటనే యూనిట్లు పంపిణీ చేయాలి

### బీజేవైయం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్

గజ్వేల్, సెప్టెంబర్ 08, మనం న్యూస్ః గొర్రెల యూనిట్ల కోసం డిడిలు కట్టిన గొల్ల కురుమలందరికీ ప్రభుత్వం వెంటనే గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలని బీజేవైయం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొర్రెల యూనిట్ల కోసం గొల్లకురుమలు అప్పులు చేసిమరీ డిడిలు కట్టి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఇస్తామన్న యూనిట్లు మాత్రం నేటికీ అందడం లేదన్నారు. యాదవులు కోటీశ్వరులు కాలే కానీ కేసీఆర్ మాటలు చెప్పుడే తప్ప చేతల్లో ప్రజలను ముంచడమే జరుగుతుందన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా గొర్రెల పంపిణీ పథకం తెరపైకి తీసుకువస్తున్న కేసీఆర్ ప్రభుత్వం రెండవో విడత గొర్రెల పంపిఖీ ఆరుసార్లు ఆదేశాలిచ్చినా ఇంత వరకు అతీగతీ లేదన్నారు. గొర్రెల స్కీమును కేవలం ఎన్నికల కోసమే వాడుకుంటూ గొల్లకురుమలను ఊరిస్తూ హడావిడి చేస్తున్నారే తప్ప గొల్లకురుమలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. 2017లో తెచ్చిన ఈ పథకం ప్రతిష్టాత్మకమైనదని చెప్పిమరీ ఈ ప్రభుత్వానికి డిడిలు కట్టారన్నారు. మరి అధికారుల నిర్లోభ్యమో లేక ప్రభుత్వ చేతకానితనమో తెలియదు కానీ నేటికీ రెండో విడత గొర్రెల



పంపిణీ మాత్రం జరఢడం లేదన్నారు. డిడిలు కట్టిన గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ వెంటనే ప్రారంభించాలని,లేనట్లయితే గజ్వేల్‌లో గొల్లకురుమలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి సిద్దిపేట జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, బీజేపి నాయకులు నత్తి శివకుమార్, మన్నె శేఖర్, మఠం మహిపాల్ యాదవ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

### అందె జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్‌పోలింగ్

మిరుదొడ్డి, సెప్టెంబర్ 08, మనం న్యూస్ః ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఓటు ప్రతి ఓటరుకు వజ్రాయుధంతో సమానమని అందె ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి తెలిపాఉ. శుక్రవారం రోజున విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన, ఎన్నికల విధానంపై అవగాహన కల్పించేందుకు పాఠశాలలో సర్పంచ్ పదవికి మాక్





పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అంజిరెడ్డి మాట్లాడుతూ మాక్ పోలింగ్‌లో ఎన్నికల అభ్యర్థులుగా నర్మెట అర్చన పార్వతి రూప, లగిశెట్టి విశాల్,, నర్మెట సాయికుమార్‌లు పోటీలో నిలిచారన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా రాహుల్‌రెడ్డి, స్టేజ్ టు అధికారిగా రాజేందర్, ప్రిసైడింగ్ అధికారిగా గణపతి, ఏపిఓగా ధనుష్‌రెడ్డి, పోలీస్ అధికారులుగా నవీన్‌కుమార్, ప్రణవిలు విధులు నిర్వహించినట్లు తెలిపారు. మాక్ పోలింగ్ 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకొని సర్పంచ్‌గా నర్మెట అర్చనను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే



ఎన్నికలు, ఓటు హక్కుపై అవగాహన కల్పించడం ద్వారా బంగారు భవిష్యత్ నిర్మాతలనే రాజకీయ నాయకులుగా ఎన్నుకునే అవకాశం ఉంటుందని, ఉత్తమ నాయకులను ఎన్నుకోవడంలో వారిలో చైతన్యం నింపడం జరుగుతుందన్నారు.

ఎన్నికల సమయంలో ప్రలోభాలకు గురి కావద్దని, ఓటును వజ్రాయుధంగా భావించి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, అంజుకుమార్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, గౌస్, మియాస్ , అజయ్ కుమార్, విజయ్ కుమార్, అశోక్‌లు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికై ఫాగింగ్ యంత్రాలు

### మున్సిపల్ ఛైర్మన్ కడవేర్గు మంజుల



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 08, మనం న్యూస్ః పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఫాగింగ్ యంత్రాలను కొనుగోలు చేయడం జరిగిందని మున్సిపల్ ఛైర్మన్ కడవేర్గు మంజుల అన్నారు. శుక్రవారం మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో రూ. 9 లక్షలతో కొనుగోలు చేసిన రెండు దోమల నివారణ యంత్రాలను కమీషనర్ సంపత్‌కుమార్, వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజుతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ యంత్రాలను కొనుగోలు చేయడం జరిగిందని, అన్ని వార్డులలో ఈ యంత్రాల ద్వారా ఫాగింగ్ చేయడం జరుగుతుందన్నారు.



# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలి


### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్‌రావు

కొమురవెల్లి, సెప్టెంబర్ 08, మనం న్యూస్ః ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని అడిషనల్ డిసిపి అడ్మిన్ అందె శ్రీనివాస్‌రావు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గురువన్నపేట గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డిసిపి అడ్మిన్ అందె శ్రీనివాస్‌రావు సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, కాంపౌండ్ వాల్, టాయిలెట్‌లు, ర్యాంప్ తదితర సౌకర్యాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి సంబంధిత గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఓటు విలువ, ఓటు ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు సూచించారు. పోలీస్ కమీషనర్ ఆధ్వర్యంలో ఎన్నికల గురించి ముందస్తు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాల పోలీస్ అధికారులతో సమన్వయంతో కలిఇ విధులు నిర్వహించాలని, పోలీస్ అధికారులతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని, ఎన్నికలకు



సంబంధించి ప్రతి సమాచారాన్ని గ్రూప్‌లో షేర్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా కొమురవెల్లిలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఎస్‌ఐ నాగరాజుతోపాటు పోలీస్ సిబ్బంది తదితరులు ఆపల్గొన్నారు.

# పత్తి పంటలో పారావిల్ట్ నివారణ చర్యలు తప్పనిసరి



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 08, మనం న్యూస్ః ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పత్తిపంటలో ఏర్పడే పారాబిల్ట్ రుగ్మతకు నివారణ చర్యలు తీసుకోవాలని

### మండల వ్యవసాయ అధికారి వసంతరావు

మండల వ్యవసాయ అధికారి వసంతరావు అన్నారు. నీరు ఎక్కువగా ఉండే పొలాల్లో అత్యంత వేగంగా పెరిగే ఈ పారావిల్ట్ ఒక భౌతిక రుగ్మత అని, దీని వల్ల ఆకులు ఎండిపోవడం, రంగు మారడం జరుగుతుందని, ఈ తెగులు విస్తరించే కొద్ది ఆకులు రంగు రాలిపోవడం నుండి కాంస్యం/ఎరుపు రంగులోకి మారుతాయన్నారు. పారావిల్ట్‌ను 'సడెన్ విల్ట్' అని కూడా పిలుస్తారని, ఇది పొలంలో చెదురుమదురుగా కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తుందన్నారు. పారావిల్ట్ నివారణకై ప్రత్యేకంగా ఎలాంటి పద్ధతి అందుబాటులో లేదని, కానీ మొక్కల వేళ్ల చుట్టూ ఉన్న అధిక నీటిని ముగురు కాలువల ద్వారా తొలగించడంతో కొంత వరకు దీనిని నివారించవచ్చన్నారు. ఒక లీటర్ నీటిలో 15 గ్రాముల యూరియా, 15 గ్రాముల పొటాష్, 2 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ కలిపి ద్రావణాన్ని తయారు చేసి 100-150 లీటర్ల ద్రావణాన్ని వేళ్ల దగ్గర పోయాలని, ఈ ద్రావణం మొక్కకు కావాల్సిన పోషకాలను తక్షణం అందిస్తుందని, ఫంగల్ తెగుళ్లను రాకుండా నివారిస్తుందన్నారు.

# గంగా జమున తెహజీబ్‌గా తెలంగాణ

-ముస్లిం మైనార్టీలకు బిఆర్ఎస్‌తోనే రక్షణ

-అన్ని మతాలను గౌరవించే నాయకుడు కేసీఆర్

-సిద్దిపేట జిల్లాలో బీజేపికి భారీ షాక్

-మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లో పలువురి చేరిక





సిద్దిపేట, సెప్టెంబర్ 8, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో శాంతిభద్రతలు నెలకొన్నాయని, బీజేపి పాలిత ప్రాంతా ల్లో నిద్రపోని పరిస్థితుల్లో ఉన్నారని మంత్రి హరీష్‌రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లాలో బీజేపికి గట్టి షాక్ తగిలింది. బీజేపి జిల్లా మైనార్టీ మోర్చ అధ్యక్షులు మహ్మద్ నయీమొద్దీన్, బీజేపి జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖలీల్, మహిళా మోర్చ ప్రెసిడెంట్ ఫర్జానా బేగం, టౌన్ మైనార్టీ అధ్యక్షులు యాసిన్ హుస్సేన్‌లు బీజేపి పార్టీకి రాజీనామా చేసి తమ అనుచరులతో మంత్రి హరీష్‌రావు సమక్షంలో హైదరాబాద్‌లో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ తెలంగాణలో అన్ని మతాలకు గౌరవాన్నిస్తూ ప్రతి పండుగను గొప్పగా జరుపుకుంటున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే దేశంలో మైనార్టీ విద్య కోసం ఎంత ఖర్చు చేస్తున్నారో, ఎన్ని స్కూళ్లున్నాయో అన్ని రాష్ట్రంలోనే ఉన్నాయన్నారు. ముస్లింల కోసం అజ్మీర్ దర్గాలో తెలంగాణ హౌజ్‌ను కట్టిస్తూ అండగా నిలవడం జరిగిందన్నారు. బిఆర్ఎస్‌లోనే ముస్లిం మైనార్టీలకు రక్షణ దొరుకుతుందన్నారు. సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల మైనార్టీ మోర్చ మండల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు ఒకేతాటిపైకి వచ్చి బీజేపికి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు, బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు, ప్రభుత్వ పాలనకు ఉత్తేజితులై పార్టీలో చేరుతున్నట్లు నయీమొద్దీన్ తెలిపారు. అనునిత్యం ప్రజల మేలు కోరి ప్రజల్లో మమేకమై ప్రజల కోసమే తానుండే ఏకైక నాయకుడు మంత్రి హరీష్‌రావు అన్నారు. మంత్రి హరీష్‌రావు నాయకత్వంలో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు జావెద్, అహ్మద్, దరిపల్లి శ్రీనివాస్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌తోనే ప్రజలకు న్యాయం

### అసెంబ్లీ యూత్ ఇంచార్జ్ పూజల గోపికృష్ణ

సిద్దిపేట, సెప్టెంబర్ 8, మనం న్యూస్ ప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలకు న్యాయం చేకూరుతుందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం ఖాయమని సిద్దిపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల గోపికృష్ణ అన్నారు. జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారంలో భాగంగా పట్టణంలో పూజల గోపికృష్ణ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నేతలు గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గోపికృష్ణ మాట్లాడుతూ ప్రతి రంగంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, సీఎం కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాహబ్, వైస్ ప్రెసిడెంట్ బబ్బూ, ప్రధాన కార్యదర్శి ప్రతాప్, అసెంబ్లీ కార్యదర్శి రాజు, శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో పాడైన విడిభాగాల వేలంపాట

### పోలీస్ కమీషనర్ శ్వేత



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 8, మనం న్యూస్ః వివిధ పోలీస్ స్టేషన్‌లలో డ్యామేజ్ అయిన వివిధ రకాల విడి భాగాలు పోలీస్ వాహనాలకు వాడిన టైర్లు, బ్యాటరీలు మంగళవారం రోజున వేలం వేయనున్నట్లు సిపి శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలోని పాడైన విడిభాగాల వేలంపాటకు ఆక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిటీ ఛైర్మన్‌గా డిసిపి అడ్మిన్ అందె శ్రీనివాస్‌రావు, వైస్ ఛైర్మన్ ఏఆర్ అడిషనల్ డిసిపి సుభాష్‌చంద్రబోస్, కమిటీ మెంబర్లుగా సిద్దిపేట ఏసిపి సురేందర్‌రెడ్డి, ఎంటిఓఆర్ఐ ధరణికుమార్‌లను నియమించారు. ఈనెల 12న ఉదయం 10:30 గంటలకు వేలంపాట జరగనుంది. ఆసక్తి గల వారు ఉదయం 9 గంటలకు వేలం పాట జరిగే ప్రదేశానికి వచ్చి నమోదు చేసుకోవాలన్నారు. వేలంపాటలో దక్కించుకున్న వారు వెంటనే డబ్బులు చెల్లించి వస్తువులు తీసుకోవాలన్నారు. సిఏఆర్ హెడ్‌క్వార్టర్ పెద్దకోడూరులో ఈ వేలంపాట జరగనుంది. మరిన్ని వివరాలకు ఆర్ఎస్ఐ సాయి ప్రసాద్ 89787 92606, ఏఆర్ఎస్ఐ వెంకటేశం 94405 04908, ఏఆర్ కానిస్టేబుల్ విజయ్ 95509 36373 నెంబర్లలో సంప్రదించాలన్నారు.




## ఉత్తమ ప్రతిభ చాటిన శ్రీవాణి టెక్నో స్కూల్ విద్యార్థులు



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 8, మనం న్యూస్ః ఎల్ఐసి వారి 76వ వార్షికోత్సవం సందర్భంగా సిద్దిపేటలో నిర్వహించిన పోటీల్లో శ్రీవాణి టెక్నో స్కూల్ భారత్‌నగర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎల్ఐసి వారు నిర్వహించిన పోటీల్లో జిల్లాకు చెందిన అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కాగా శ్రీవాణి టెక్నో స్కూల్‌కు చెందిన విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి జి. హిమవర్ధన్ (8వ తరగతి), జి. లాస్య (7వ తరగతి)చిత్రలేఖనంలో మొదటి బహుమతి, టి. శ్రీమయి మూడవబహుమతి (5వ తరగతి) గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. సత్యం బహుమతులు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వారి కళా నైపుణ్యాలను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఉపయోగపడుతాయన్నారు. పాఠశాలలో విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీసేందుకు అంతర్గత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో యువరైతు బలవన్మరణం



పాపన్నపేట, సెప్టెంబర్ 8, మనం న్యూస్ః రైతుకు పంట పచ్చగా ఉంటే చాలు భోజనం చేసినంత తృప్తిగా ఉంటుంది. తనకున్న వ్యవసాయ భూమి బీడుగా ఉంటే చూడలేడు. ఎలాగైనా పంట తీయాలని ఆరాటపడుతుంటాడు. అదే క్రమంలో ఓ యువరైతు చేసిన ప్రయత్నం విఫలమైంది. చివరికి పరుగుల మందే చివరి దాహమైంది.వివరాల్లోకి వెళ్తే పాపన్నపేట మండల పరిధిలోని కొంపల్లి గ్రామానికి చెందిన యువరైతు బురిగాని సాయిలు (30) అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం తన వ్యవసాయ పొలంలో గత రెండు నెలల క్రితం బోరు బేయించిన సాయిలు నీరు పడక అప్పుల పాలై అప్పులు ఎలా తీర్చాలో తోచక మనస్తాపంతో గత నెల 22న పురుగుల మందు సేవించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సాయిలును మెదక్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం ఈనెల 3న గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 8న మరణించారు. మృతుని భార్య సరిత ఫిర్యాదు మేరకు పాపన్నపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

## మనం లైఫ్ సేవర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం



పాపన్నపేట, సెప్టెంబర్ 8, మనం న్యూస్ః మనం లైఫ్ సేవర్స్ చారిటబుల్ ట్రస్టు వారి సౌజన్యంతో మండల పరిధిలోని కుర్తివాడలో శుక్రవారం ఉచిత వైద్య శిభిరాన్ని గ్రామ సర్పంచ్ కొత్తూరి స్రవంతి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 150 మందికి పరీక్షలు నిర్వహించి 135 మందికి మందులు పంపిణీ చేశారు. అంతకుముందు అమెరికా వైద్యులకు గ్రామానికి చెందిన విద్యార్థులు గోపికలు, శ్రీకృష్ణుని వేషధారణలో కోలాటం ఆడుతూ గ్రాండ్ వెల్కమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అమెరికా గ్లోబల్ ఫస్ట్ రెస్పాండర్ డాక్టర్స్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజాగౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెగ్యా నాయక్, వార్డు మెంబర్లు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 58.5 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

### -రూ.11 లక్షల 70 వేల విలువ గల సరుకు

### -వివరాలు వెల్లడించిన రామచంద్రాపురం సిఐ నరేందర్‌రెడ్డి

రామచంద్రాపురం, సెప్టెంబర్ 8, మనం న్యూస్ ప్రతినిధిః రామచంద్రాపురం ఇక్రిశాట్ సమీపంలో రూ.11 లక్షల 70 వేల విలువ చేసే 58.5 కిలోల ఎండు గంజాయిని రామచంద్రాపురం పోలీసులు బాలానగర్ ఎస్‌ఓటి సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం రామచంద్రాపురం పోలీస్ స్టేషన్‌లో రామచంద్రాపురం సిఐ నరేందర్‌రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన ధీరజ్ మున్నాల జైస్వాల్, ప్రశాంత్ సంజయ్ షిండేలు అరకు నుండి మహారాష్ట్రాకు ఇన్నోవా వాహనంలో తరలిస్తుండగా పటాన్‌చెరు ఇక్రిశాట్ సమీపంలో 58.5 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి ఇన్నోవా వాహనం, పోలీస్ బోర్డు, నెంబర్ ప్లేటు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులిద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్‌ఓటి సిఐ రాహుల్ దేవ్, ఎస్ఐలు శశికాంత్‌రెడ్డి, వెంకట్, ఎస్‌ఓటి ఎస్ఐ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.









# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### -విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ నియమాలు తెలుసుకోవాలి

### -మైనర్ డ్రైవింగ్ చేస్తే చట్టప్రకారం కేసులు

### -సిద్దిపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ

సిద్దిపేట, సెప్టెంబర్ 8, మనం న్యూస్ ప్రతినిధిః వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడిపిస్తే ప్రమాదాలు తగ్గించడం సులభమని ట్రాఫిక్ సిఐ రామకృష్ణ అన్నారు. శుక్రవారం శ్రీనివాస్‌నగర్‌లోని ఎస్ఆర్‌కే డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారుల్లో మార్పు వస్తే ప్రమాదాలు తగ్గించడం సులువన్నారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ వేగంతో వెళ్లే వాహనానికి తేడా 15 నిమిషాలు మాత్రమే అన్నారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటుబెల్టు ధరించాలని సూచించారు. భద్రతావారోత్సవాల ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతి సంవత్సరం ప్రజలకు అవగాహన కల్పించడం




జరుగుతుందన్నారు. రాంగ్‌రూట్‌లో ఎట్టి పరస్థితుల్లో వాహనం నడపవద్దన్నారు. స్పీడ్ లేజర్ గన్, డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ ఏవిధంగా పని చేస్తుంది, ఏవిధంగా కేసులు నమోదు చేస్తారో ప్రాక్టికల్‌గా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## కిష్టయ్యపల్లిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

### గురువులను పూజించిన విద్యార్థులు

జిన్నారం, సెప్టెంబర్ 8, మనం న్యూస్ః జిన్నారం మండలం గడ్డపోతారం పంచాయతీ పరిధిలోని కిష్టయ్యపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుడి స్థాయి నుండి రాష్ట్రపతిగా ఎదిగిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు. అంకితభావంతో పని చేసి ఉపాధ్యాయులు ఎందరో సమాజానికి ఆదర్శంగా నిలిచారని, వారి స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు నడవాలన్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాతో, పూలమాలలతో సత్కరించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శోభారాణి, ఉపాధ్యాయులు ఫణి రాజు, పుష్పలత, స్రవంతి, రమాదేవి, రజిని తదితరులు పాల్గొన్నారు.



## వరుస దొంగతనాలకు పాల్పడిన కుటుంబం

### -ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు

### -డిఎస్పీ రమేష్‌కుమార్

సంగారెడ్డి, సెప్టెంబర్ 8, మనం న్యూస్ః సంగారెడ్డి, కొండాపూర్, హత్నూర పోలీస్ స్టేషన్‌ల పరిధిలో దొంగతనాలకు పాల్పడిన కుటుంబాన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పీ రమేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణం రాజంపేటకు చెందిన మార్ల యాదగిరి జల్సాలకు అలవాటు పడి 19 ఏళ్ల వయసులో దొంగతనాలు మొదలుపెట్టాడు. 2000, 2001లో వరుస దొంగతనాలు చేయగా జైలకు వెళ్లాడు. అదే క్రమంలో 2021లో సదాశివపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 16 కేసుల్లో పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపగా విడుదలైన తర్వాత భార్య అనిత సహకారము, కుమారుడు ప్రోత్సాహంతో దొంగతనాలకు తన వెంట తీసుకువెళ్తూ వరుసగా దొంగతనాలకు పాల్పడి బంగారం వస్తువులు ఇంటికి తీసుకువచ్చి తన భార్యకు ఇవ్వగా, వాటిని ఆమె ఇట్లో దాచిపెట్టి తదుపరి బంగారు దుకాణాల్లో అమ్మేవారు. కాగా ఇటీవల సంగారెడ్డి కొండాపూర్, హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు చేస్తుండగా సాయంత్రం 6 గంటల సమయంలో అయ్యప్ప కానీ రోడ్ నెంబర్ 1లో తాళం వేసి ఉన్న ఇంట్లోకి వెళ్లి రాడ్‌తో తాళం పగులగొట్టి బీరువా తాళం స్క్రూడ్రైవర్, టెస్టర్ సహాయంతో బీరువా పగలగొట్టి అందులోని బంగారు వస్తువులు, నగదు దొంగిలించారు. వీరిపై ఉన్న 12 కేసుల్లో వీరిని శుక్రవారం అరెస్ట్ చేసి వారి వద్ద నుండి విరివిగా 46 తులాలు, 17 తులాల బంగా, 1.50 కిలోల వెండి, రూ.5 వేల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కేసును ఛేదించిన సంగారెడ్డి టౌన్ సిఐ శ్రీధర్‌రెడ్డి, కానిస్టేబుళ్లను అభినందిస్తున్నామన్నారు.

# మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట

## -సాకి చెరువులో మూడు లక్షల చేప పిల్లల విడుదల

## -ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, సెప్టెంబర్ 8, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువులో మత్స్యశాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మూడు లక్షల చేప పిల్లలను చెరువులోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోట్ల రూపాయలు వెచ్చించి ఉచితంగా





చేప పిల్లలను పంపిణీ చేయడంతోపాటు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యం అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అర్హులైన వారందరు సహకార సొసైటీలో సభ్యత్వం తీసుకోవాలన్నారు. మత్స్యసంపద అభివృద్ధి చెందడంతోపాటు మత్స్యకారులు ఆర్థికంగా వృద్ధి సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఏఎంసి చైర్మన్ విజయ్‌కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, మత్స్యశాఖ జిల్లా అధికారి సతీష్, నగేష్, నివర్తి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు దరఖాస్తులు వెంటనే పరిశీలించాలి




సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 08, మనం న్యూస్ః 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు కల్పించిన ఓటరు నమోదు కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండలాల తహసీల్దార్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం నుండి బిఎల్ఓల ద్వారా ఆన్లైన్‌లో వచ్చిన దరఖాస్తులను ఇంటింటి పరిశీలన పూర్తి చేయించాలన్నారు. అడ్రస్ మార్పు, చనిపోయిన వారి పేర్ల తొలగింపు, నూతనంగా పేర్లు నమోదు చేసుకున్న వారి వివరాలు లిస్ట్‌లో చేర్చేందుకు ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి వివరాలను పొందుపరచాలన్నారు.

## చింత ప్రభాకర్‌ను కలిసిన వెంకటాపూర్ గ్రామస్తులు



సంగారెడ్డి, సెప్టెంబర్ 8, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చింతా ప్రభాకర్‌ను ప్రకటించడం పట్ల సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామ సిఎస్ఐ చర్చి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సదాశివపేటలోని ఆయన నివాసంలో చింతా ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న వ్యక్తి చింతా ప్రభాకర్ అన్నారు. రానున్న ఎన్నికల్లో మేమంతా చింతా ప్రభాకర్ గెలుపుకు కృషి చేస్తామన్నారు.

## బీజేపి మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి బైండ్ల సత్యనారాయణ దరఖాస్తు



పాపన్నపేట, సెప్టెంబర్ 8, మనం న్యూస్ః బీజేపి ఉపాధ్యక్షులు , ముదిరాజ్ మహాసభ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ బీజేపి పార్టీ తరుపున మెదక్ అసెంబ్లీ అభ్యర్థిత్వం కోసం హైదరాబాద్‌లోని బీజేపి కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ బిసి నేతగా ఉన్న తనకు టికెట్ ఇవ్వాలని కోరారు. పార్టీ అధిష్టానం టికెట్ ఇస్తే ముదిరాజ్ ఓటు బ్యాంకు కలిసివచ్చే అవకాశం ఉందన్నారు. ఆయన వెంట పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్, సుధాకర్‌రెడ్డి, నిజాంపేట జెడ్పిటిసి పంజా విజయ్‌కుమార్, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్‌చారి, మెదక్ టౌన్ అధ్యక్షులు ప్రసాద్; రామాయంపేట పట్టణ అధ్యక్షులు శంకర్ గౌడ్, నిజాంపేట మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో గద్దర్ కాంస్య విగ్రహ ఏర్పాటు

### భూమిపూజ చేసిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



పటాన్‌చెరు, సెప్టెంబర్ 8, మనం న్యూస్ః పటన్‌చెరు డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి పక్కన బస్టాండ్ సమీపంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ కాంస్య విగ్రహ ం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రోజున బస్టాండ్ సమీపంలో గద్దర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణలతో కలిసి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా రూ. 30 లక్షల సొంత నిధులతో గద్దర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఘన నివాళులు అర్పించబోతున్నామన్నారు. త్వరలోనే విగ్రహావిష్కరణ మంత్రివర్యుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఎంపిపి , జెడ్పిటిసి, జెడ్పి వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, ఏఎంసి చైర్మన్ విజయ్, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హుండీకి తాళం వేశారు... సీల్ మరిచారు

### -ఏడుపాయల దేవాలయ అధికారుల తీరు

### -ఈఓ శ్రీనివాస్ నిర్లక్ష్యంపై భక్తుల ఆగ్రహం





పాపన్నపేట, సెప్టెంబర్ 8, మనం న్యూస్ః తాళం వేశాము.... గొళ్లెం మరిచాము... అన్నట్లుంది ఏడుపాయల దేవస్థాన అధికారుల తీరు. ఇప్పటికే బంగారం దోపిడీ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆలయ అధికారుల తీరు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గత వారం రోజులుగా ఏడుపాయల అవినీతిపై పలు మీడియాల్లో కథనాలు వెలువడుతున్న విషయం తెలిసిందే. అయినా అవినీతి మాత్రం ఏమాత్రం తగ్గడం లేదు. మమ్మల్ని ఎవరేం చేస్తారనే దురహంకారంతో వ్యవహరిస్తున్నారు. తాజాగా గురువారం రాజగోపురంలో ఏర్పాటు చేసిన హుండీకి తాళం వేశారు కానీ సీల్ వేయలేదు. నిజానికి ప్రతి హుండీకి తాళం వేసిన తర్వాత సీల్ వేస్తారు. అలా చేయకపోవడంతో సంబంధిత అధికారులు కానీ, ఉద్యోగస్తులు కానీ తాళం తీసి అందులో భక్తులు వేసిన కానుకలు , నగదు తీసే అవకాశం ఉంటుంది. ఈఓ, అధికారుల తీరుపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చెడ్డపేరు తెచ్చుకున్న ఏడుపాయల దేవస్థానం అధికారులు ఇకముందైనా తీరు మార్చుకొని ఆలయానికి, హుండీకి భద్రత కల్పించాలని దేవాదాయ శాఖ నిబంధనలు పాటించాలని సూచిస్తున్నారు.

# ట్రస్మా ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డికి ఘన సన్మానం

### ఐదవసారి ఏకగ్రీవ ఎన్నిక పట్ల హర్షం

సిద్దిపేట, సెప్టెంబర్ 8, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం గౌరవ అధ్యక్షులు గుండా మోహన్‌రెడ్డి, సంగారెడ్డి ఎక్సైజ్ సిఐ మధుబాబులు సిద్దిపేట జిల్లాకు ఇటీవల ఐదవ సారి ఏకగ్రీవంగా ట్రస్మా అధ్యక్షులుగా ఎన్నికైన జగ్గు మల్లారెడ్డిని శుక్రవారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో అనేకమైన మార్పు చేర్పులు జరుగుతున్నాయని, వాటిని విద్యార్థులకు ఎప్పటికప్పుడు మెలవకులతో నేర్పిస్తూ వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దాలని వారు తెలిపారు. సిద్దిపేట జిల్లా ట్రస్మాలోని పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు, విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు త్వరలో శిక్షణ తరగతులు నిర్వహించడానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ పాటశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

